(కీ.శే. తంగిరాల పూర్ణయ్య సిద్ధాంతి గారి పరంపరాగతము)

# రేలంగి తంగిరాల

## శ్రీ హేవళంబినామ సంవత్సర

# గంటల పంచాంగము

**2017** **2018**



కీ.శే. **తంగిరాల పూర్ణయ్య** సిద్ధాంతి గారు

వ్యవస్థాపకులు : వేంకటకృష్ణ జ్యోతిర్నిలయము, రేలంగి - 534225

# విషయ సూచిక


| | |
|---|---|
| శ్రీ గణపతి ప్రార్థన | 6 |
| పంచాంగ పీఠిక | 7 |
| దైవజ్ఞవంశావళిః | 8 |
| రాజమండ్రికి లగ్నప్రమాణ పుష్కరకాలములు | 9 |
| రాజమండ్రి నుండి దేశాంతరకాలం | 9 |
| హేవళంబినామ సం॥ర పంచాంగపీఠిక | 10 |
| రాజాధినవనాయక నిర్ణయం | 11 |
| మేఘనిర్ణయము | 14 |
| వాయు, వర్షాధకప్రమాణము | 15 |
| భూవాహక శేష నిర్ణయం | 16 |
| ఆఢకస్థితి నిర్ణయము | 16 |
| మేషసంక్రమణ ప్రవేశకాల నిర్ణయము | 17 |
| రవి ఆర్ద్రా ప్రవేశకాల నిర్ణయము | 17 |
| పుష్కర నిర్ణయము | 18 |
| మౌఢ్య, కర్తరీ నిర్ణయము | 18 |
| సంవత్సర సముదాయఫలం | 19 |
| మకరసంక్రాంతి పురుషలక్షణం | 23 |
| వర్షధాన్య ప్రమాణములు | 24 |
| ఆదాయవ్యయములు | 26 |
| శ్రీ హేవళంబినామసం॥ర మాసాధిపతులు | 27 |
| మాసాధిపతులు-ఫలితములు | 28 |
| శ్రీ హేవళంబినామ సం॥ర పండుగలు | 29 |
| వైష్ణవతిరునక్షత్రములు | 38 |
| మాధ్వతీర్థ పుణ్యదినములు | 39 |
| శ్రీ హేవళంబినామ సం॥ర గ్రహచారములు | 42 |
| శ్రీ హేవళంబినామ సం॥ర కార్తులు | 44 |
| వర్షయోగములు | 45 |
| అర్ఘ యోగములు | 48 |
| మేషరాశి ఫలితములు | 51 |
| వృషభరాశి ఫలితములు | 53 |
| మిథునరాశి ఫలితములు | 55 |
| కర్కాటకరాశి ఫలితములు | 57 |
| సింహరాశి ఫలితములు | 59 |
| కన్యారాశి ఫలితములు | 61 |
| తులారాశి ఫలితములు | 63 |
| వృశ్చికరాశి ఫలితములు | 65 |
| ధనూరాశి ఫలితములు | 67 |
| మకరరాశి ఫలితములు | 69 |
| కుంభరాశి ఫలితములు | 71 |
| మీనరాశి ఫలితములు | 73 |
| వివాహమునకు వధూవరుల పొంతనకై అనుకూల నక్షత్రాలు | 75 |
| వధూవరగుణమేళనచక్రం | 76 |
| వివాహమునకు వధూవరుల పొంతనలు | 78 |
| రాశికూటమి చూచు వివరములు | 79 |
| శిశుజనన నక్షత్రపాదదోషములు | 80 |
| దినాధిపతులు, తారాచంద్రబలాల గణన చక్రము | 81 |
| దినాధిపతుల ఫలములు | 82 |
| కాలహోరాచక్రము | 83 |
| హోరాకాలములో చేయుపనులు | 84 |
| గౌరీపంచాంగం | 85 |
| ప్రయాణ విషయమై ఆనందాది యోగములు | 86 |
| అష్టసిద్ధాంతరీత్యా శుక్రఘడియలు | 87 |
| అమృతాది యోగములు | 89 |
| ప్రయాణమునకు శుభసమయాలు | 90 |
| శాంతినక్షత్రములు | 91 |
| తారలకు అధిపతుల ఫలములు | 92 |
| శుభకార్యములకు మీ తారాబలము | 93 |
| ఏలినాటిశని-కంటకశని | 94 |
| శుభకార్యములకు శుభసమయాలు | 95 |
| ప్రథమరజస్వలా విషయము | 97 |
| స్త్రీల విషయములో శుభముహూర్తాలు | 98 |
| మాసాధిపతులు-మాసనామాలు | 100 |
| వ్యాపార విషయములు | 102 |
| విద్యా విషయములు | 104 |
| గృహసంబంధమైన విషయాలు | 106 |
| మత్స్యపరిశ్రమకు ముహూర్తములు | 107 |
| వ్యవసాయ విషయములు | 109 |
| జాతాశౌచాది విషయములు | 111 |
| నిత్యజీవితములో తెలుసుకోదగినవి | 113 |
| నవరత్నధారణ ఫలితములు | 115 |
| శకున ఫలితములు | 116 |
| జాతకరీత్యా రవ్యాది నవగ్రహములకు మహాదశా, అంతర్దశా వివరాలు | 117 |
| గృహారంభ శుభముహూర్తాలు | 118 |
| నవగ్రహములకు ఉచ్ఛనీచలు | 120 |
| ఏకవింశతి మహాదోషములు | 121 |
| వాస్తు విజ్ఞానము | 123 |
| అపసవ్య చక్రములు | 125 |
| శ్రీ హేవళంబినామ సం॥ర లగ్నాంతకాలాలు | 137 |
| శ్రీ హేవళంబినామ సం॥ర శుభముహూర్తాలు | 149 |
| శ్రీ హేవళంబినామ సం॥ర తిథులు | 168 |

శ్రీరస్తు　　　　శుభమస్తు　　　　అవిఘ్నమస్తు

**ఓం శ్రీవిఘ్నేశ్వరాయనమః**

**ఓం శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః**

# శ్రీ హేవళంబి నామ సం॥ర పంచాంగ పీఠిక

## వ్యవహార నిరూపణం :

అధాస్మిన్ దేశే లోక వ్యవహారార్థం చాంద్రమానాబ్దోగ్రాహ్యః । వింధ్యస్య ఉత్తరేదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః । సర్వత్ర ఫల ప్రదర్శనార్థం మాసనామ్నా గురూదయాబ్దో గ్రాహ్యః । చాంద్రమాన వశాదయం శ్రీ హేవళంబి నామ సంవత్సరం. బార్హస్పత్య మానేన శ్రీసాధారణ నామ సంవత్సరం గురూదయవశాత్ అస్మిన్ మాసనామ్నా చైత్రాబ్దః అత్రప్రభవాది షష్ఠి సంవత్సరేషు పంచవత్సరాత్మక ద్వాదశ యుగాని భవంతిః తదుక్తం "శ్రీపతినా" యుగం భవేత్। వత్సర పంచకేన యుగాని తు ద్వాదశ వర్ష షష్ట్యాం । ఏ తేషాం ద్వాదశయుగాం మధ్యే పంచమే యుగే సంవత్సర పరివత్సర ఇదావత్సర అనువత్సర ఇద్వత్సరాణాం మధ్యే ప్రథమే అగ్ని దేవతాకం సంవత్సరాత్మకం శ్రీహేవళంబి నామ సంవత్సరం అస్మిన్నబ్దే తిలదానం మహాఫలం.

## చాంద్రమానాబ్ద ఫలమ్ :

శ్లో॥ ధరామరాగోకుల రాజ బృందా ధర్మ ప్రసక్తాఖులు హేవళంబే
సేదంతి సర్వే విరలార్ఘ సస్యైర వృష్టిభిః క్షుద్భయ పీడితాశ్చ ॥

శ్లో॥ తస్కరైః పార్థివైర్దేవిహ్యాభి భూత మిదంజగత్
అర్ఘం భవతి సామాన్యం హేవళంబే మహూదయే

శ్లో॥ హేవళంబేత్వితి భీతిర్మధ్య సస్యార్ఘ వృష్టయః
భాతి భూర్భూపతిక్షోభః ఖండ విద్యుల్లతాదిభిః

ప్రభుత్వము సక్రమముగా పరిపాలించును. కొన్ని ప్రాంతములందు రాజకీయ కల్లోలములు ఉండును. దొంగతనములు విపరీతముగా పెరుగును. ధాన్యాదుల ధరలు సరసముగానుండును. అల్పవర్షములు, దుర్భిక్ష భయము ఉండును. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షములు కురియును కాని సస్యానుకూలము కాదు.

హేవళంబి సంవత్సరాధిపతి రాహువు అగుటచే భయోత్పాతములు, రోగ పీడలు, భూకంపములు, వరదలు సంభవించును. వ్యాపారములందు ఒడిదుడుకులు ఉండును. చైత్ర వైశాఖముల యందు సమస్త ధాన్యములకు ధరలు తగ్గును. జ్యేష్ఠ ఆషాఢ శ్రావణములలో ధాన్యాదుల ధరలు పెరుగును. భాద్రపదమున అధికవర్షములు కురియును. పసుపు, చింతపండు, పప్పు, మిరియాలు, బంగారము, వెండి ధరలు పెరుగును.

**బార్హస్పత్య మానాబ్ద ఫలము :**

**శ్లో॥** వివిధామయ చోరభయం మధ్యమ వృష్ట్యర్ఘ సస్యభయం
భువి సాధారణ వర్షే నిఖిల జనానాం చ చోరభయం ॥

**తా॥** అనేక విధములయిన రోగముల వలన ప్రజలు బాధింపబడుదురు. పంటలు మధ్యమముగా ఫలించును. దొంగల వలన భయము కల్గును. ధాన్యాదుల ధరలు సామాన్యముగా ఉండును.

**గురూదయాబ్ద ఫలము :**

**శ్లో॥** చైత్రే ఽబ్దే మధ్యమావృష్టి రుత్తమాన్నం సుదుర్లభం
సస్యార్ఘ వృద్ధియః స్వల్ప రాజానః క్షేమ కారిణః ॥
"వృద్ధిస్తు కోశ ధాన్యస్య భవతి పీడా చ రూపవ తాం"

**తా॥** చైత్రాబ్దమున సస్యార్ఘ వృద్ధి తక్కువగా ఉండును. మధ్యమ వర్షములు కురియును. ఆహార ధాన్యముల కొరత ఏర్పడును. ప్రభుత్వము ప్రజానురంజకముగా పరిపాలించును. వ్యాపారములు అభివృద్ధి చెందును.

**సావన వర్షారంభము :** శ్రీ దుర్ముఖి నామ సం॥ర ఆషాఢ బ. చతుర్దశి అనగా 1.8.2016 తేదీ సోమవారం సావన వర్షారంభము అగును. సావన వర్షాధిపతి చంద్రుడు అగుటవలన మేఘములు బాగా వర్షించును. క్షేమము, సుభిక్షము. ప్రజలు ధర్మము తప్పక నడచుకొందురు.

## రాజాధినవనాయక నిర్ణయం

**రాజు బుధుని ఫలము :**

**శ్లో॥** బుధే ఽబ్దనాథేత్వ పరం చ సస్యం
శ్రేష్ఠ చ వృద్ధిర్లిపి లేఖ కానాం
ప్రభూత వాయుర్భువి మధ్య వృష్టి
ర్గ దాహతః ప్రోద్ధత రాజ కోపః

**తా॥** బుధుడు రాజు అగుట వలన అపర సస్యములు బాగుగా పండును. పూర్వ సస్యములు మధ్యమ ఫలితములను ఇచ్చును. రాజకీయ రంగములో ఒడిదుడుకులు ఉండును. ప్రజలు రోగములచే పీడింపబడుదురు. నెయ్యి, నూనె, నూనెగింజలు, వేరుశనగపప్పు, దూది, వెండి, బంగారము, కంచు, కలప, కాగితము, చింతపండు, రసాయన ఎరువులు, ఉల్లిపాయలు, పసుపు, పొగాకు, అరటిపండ్లు, తమలపాకులు, తేయాకు, విస్తళ్ళు, నల్లమందు, పాలు, పెరుగు, మజ్జిగ, వెన్న, చందనము, అగరు వస్తువులు, పెసలు, మినుములు, కందులు, తెల్లని రంగులు, చర్మములు, బూడిదరంగు, రంగులు, బియ్యం, గోధుమలు, ఇత్తడి, తెల్లధాన్యములు, ద్రావకముల ధరలు పెరుగును. వ్యాపార వాటాలు పెరుగును. వాయు పీడలు అధిక మగుటచే స్వల్ప వృష్టి ఉండును.

## మాసాధిపతులు - ఫలితములు

**రవి :** మాసాధిపతి రవియైనపుడు మాసమంతయు శరీరము ఉష్ణప్రకోపము కలిగియుండును. శిరోబాధ అధికంగా ఉంటుంది. తరచు ప్రయాణములు సంభవించును. ఆర్థికపరమైన ఇబ్బందులు, అధికారుల ఒత్తిడి, కార్యవిడంబనము, శ్రమ అధికంగా ఉంటుంది.

**చంద్ర :** మాసాధిపతి చంద్రుడైన నీటి ప్రయాణం, ప్రయత్నిత కార్యసిద్ధి, స్త్రీ సౌఖ్యం, సంతోషం, మృష్టాన్నభోజనం, ఉద్యోగవ్యాపారాభివృద్ధి, దైవ బ్రాహ్మణ భక్తి, వినోదకాలక్షేపం, శుభవార్తా శ్రవణం కలుగును.

**కుజ :** మాసాధిపతి కుజుడైన ఆయుధములవల్ల, అగ్నివల్ల ప్రమాదములేర్పడగలవు. ప్రయత్నించిన కార్యములకు విఘ్నములేర్పడును. రక్తదర్శనం, జాతి విరోధములు, భూ సంచారం సంభవించగలవు.

**బుధ :** మాసాధిపతి బుధుడైన బంధుమిత్ర దర్శనం, వ్యాపారాభివృద్ధి, గృహస్థ జీవనం ఆనందమయముగా ఉండుట, విద్యావైజ్ఞానిక గోష్ఠి, యత్నకార్యసిద్ధి మొదలగు శుభములేర్పడగలవు.

**గురు :** మాసాధిపతి గురుడైన వృత్తి ఉద్యోగ వ్యాపారాభివృద్ధి, దైవబ్రాహ్మణ భక్తి, ఆరోగ్యం, భూగృహలబ్ధి, సత్కార్యాసక్తి, సంతానవృద్ధి, పుణ్యయాత్రా సంచారం కలుగుతాయి.

**శుక్ర :** మాసాధిపతి శుక్రుడైన శుభకార్యాచరణం, స్త్రీ సౌఖ్యం, ధనధాన్యాభివృద్ధి, పరీక్షలలో విజయం, భూ, గృహలాభం, విలాస వస్తు సేకరణ చేయుట సంభవించును.

**శని :** మాసాధిపతి శనియైనపుడు తలచిన పనులు ఆలస్యంగా జరుగుతాయి. తరచు వాతరోగములు, కోపగ్రస్తులగుట, మానసిక ఒత్తిడికి లోనగుట, క్రూరజంతు భయం, దుర్వార్తా శ్రవణం కలుగుతాయి. నువ్వులు, మినుములు, ఉప్పు, నూనె, ఆముదం మొదలగునవి లాభకరంగా ఉండును.

**రాహువు :** మాసాధిపతి రాహువు అయినందున తరచు అనారోగ్యములు, వ్యర్థ ప్రయత్నములు, చోర, అగ్ని, రోగ బాధలకు లోనగుట, దుబారా ఖర్చు, అనాచార ప్రవృత్తి, నిరాశా నిస్పృహలకు లోనగుట జరుగుతాయి.

**కేతువు :** మాసాధిపతి కేతువుయైనందున దైవచింతన, ధర్మకార్యాసక్తి, పుణ్యక్షేత్ర యాత్రాసక్తి, ఆధ్యాత్మిక చింతన ఎక్కువగా ఉంటుంది. తరచు అజీర్ణవ్యాధితో బాధపడతారు.

## శ్రీ హేవళంబి నామ సంవత్సర పండుగలు 2017-2018

### చైత్రమాసము

**మార్చి**

29. ఉగాది, నింబకుసుమ భక్షణము, ప్రపాదానం, వసంత నవరాత్రారంభః, ఉమాశివాగ్ని పూజ, యాగః, చంద్రదర్శనం, దక్షిణ శృంగం, సమార్ఘః
30. ఉత్తమ మన్వాది, సౌభాగ్యగౌరీవ్రతం, సౌభాగ్యశయన వ్రతము, మాస గౌరీవ్రతం, శివడోలోత్సవం, రజ్జబ్.
31. గణేశ పూజ

**ఏప్రియల్**

1. నాగపూజ, శ్వేత వరాహ కల్పము, శ్రీ పంచమి
3. సూర్య పూజ,
4. భవాని యాత్ర, అశోక రుద్రపూజ, అశోక కలికా ప్రాశనం,
5. మతత్రయ శ్రీరామనవమి
6. ధర్మరాజ దశమి
7. మతత్రయ ఏకాదశి, విష్ణుడోలోత్సవం, రుక్మిణీపూజ
8. వామన ద్వాదశి, శని ప్రదోషం
9. అనంగ త్రయోదశి, దమనోత్సవం, శైవ చతుర్దశి
10. కర్దమక్రీడ, రౌచ్ఛమన్వాది, మండపాక యల్లారమ్మ అమ్మవారి తీర్థం
11. చిత్ర వస్త్ర దానం, ఇంద్రపూజ, సర్వదేవానాం దమనపూజ
13. అశ్విని కార్తె, మేషసంక్రమణం, రేలంగి మంటలాంబ అమ్మవారి చిన్నసేవ
14. అంబేద్కర్ జయంతి, గుడ్‌ఫ్రైడే
16. మత్స్య జయంతి, ఈస్టర్
20. రేలంగి మంటలాంబ అమ్మవారి పెద్ద సేవ
22. మతత్రయ ఏకాదశి
24. వరాహ జయంతి
25. మాస శివరాత్రి, శివ సన్నిధి స్నానం, కృష్ణాంగారక చతుర్దశి, అన్వాధానం
26. కూర్మ కల్పము, రేలంగి మంటలాంబ అమ్మవారి తీర్థం ఊయల ఉత్సవం, సిరిబండి ఉత్సవం, పిం.పి. యజ్ఞః

### వైశాఖ మాసము

27. ధర్మఘటాది దానం, భరణి కార్తె, చంద్రదర్శనం యాగః, దక్షిణ శృంగం శూన్యార్ఘః

## వైష్ణవ తిరు నక్షత్రములు

**2017 ఏప్రియల్**

26. వడుహనంబి తిరునక్షత్రము
28. ఉయ్యకొండార్ తిరునక్షత్రము

**మే**

1. ఉడయవర్ తిరునక్షత్రము
2. మొదలి యాండాన్ తిరునక్షత్రము, చక్రవర్తి తిరుమహవార్ తిరునక్షత్రము
6. శ్రీనివాస మఘి వేదాంత దేశికర్ తిరునక్షత్రము
8. తేవప్పెరుమాళ్ తిరునక్షత్రము
9. మధురకవి యాళ్వార్ తిరునక్షత్రము
26. తిరుక్కొట్యూర్ నంబి తిరునక్షత్రము

**జూన్**

7. నమ్మాళ్వార్ తిరువాయి మొళిపిళ్ళ తిరునక్షత్రము
8. పెరియభట్టర్ శ్రీరామ పిళ్ళ కోయిల్ కందాడై అణ్ణన్ తిరునక్షత్రము
27. మారనూరు నంబి తిరునక్షత్రము

**జూలై**

3. పెరియాళ్వార్ వడక్కు తిరువీధి పిళ్ళ తిరునక్షత్రము
6. శ్రీమన్నాథముని తిరునక్షత్రము
7. శఠగోప రామానుజ జియ్యర్ తిరునక్షత్రము శ్రీరంగ క్షేత్ర జ్యేష్ఠాభిషేకం
24. ప్రతివాది భయంకర్ అణ్ణన్ తిరునక్షత్రము
27. ఆండాళ్ యదుగిరి నాచ్చియార్ తిరునక్షత్రము,
    కందాడై తోడప్పర్ తిరునక్షత్రము
29. బదరీ నారాయణ పెరుమాళ్ళు తిరునక్షత్రము

**ఆగష్టు**

6. శ్రీ పుండరీ కాక్షర్ శ్రీ ఆళ్వందార్ తిరునక్షత్రము
17. పరవస్తు పట్టాభిరాన్ జియ్యర్ తిరునక్షత్రము

**అక్టోబరు**

1. తిరువేంగడ ముడయాన్ వేదాంత దేశికర్ తిరునక్షత్రము
10. కణ్ణన్ తిరునక్షత్రము
25. మళవళ మహాముని తిరునక్షత్రము
28. పోయిఖయాళ్వార్ తిరునక్షత్రము
29. పూధత్వార్ తిరునక్షత్రము
30. పేయాళ్వార్ తిరునక్షత్రము

**డిసెంబరు**

2. అరుళాళప్పెరు మాళెంబర్ మానార్ తిరునక్షత్రము
3. తిరుమంగళ యాళ్వార్ తిరునక్షత్రము, కృత్తికా దీపోత్సవం

4. తిరుప్పాణి యాళ్వార్ తిరునక్షత్రము, శ్రీవైష్ణవ గృహేషు ద్రావిడ ప్రబంధ నిగమనం

17. తొండరొప్పొడి యాళ్వార్ పెరియనంబి తిరునక్షత్రము

**2018 జనవరి**

30. ఎంబార్ తిరునక్షత్రము

**ఫిబ్రవరి**

2. తిరుముడి శయాళ్వార్ తిరునక్షత్రము

5. కూరత్తాళ్వార్ తిరునక్షత్రము

26. కులశేఖరాళ్వార్ తిరునక్షత్రము

## మాధ్వ తీర్థ పుణ్య దినాని

**2017 మార్చి**

29. వేదవ్యాసముని తీర్థానాం పుణ్యదినం

**ఏప్రియల్**

5. కవీంద్రముని తీర్థానాం పుణ్యదినం

9. సత్యప్రియ తీర్థానాం పుణ్య దినం

14. వాగేశ ముని తీర్థానాం పుణ్యదినం

22. సత్య విజయ తీర్థానాం పుణ్యదినం

29. విద్యాధిరాజ తీర్థానాం పుణ్యదినం

**మే**

1. రామచంద్రముని తీర్థానాం పుణ్యదినం

27. సత్యసంధ తీర్థానాం పుణ్యదినం

**జూన్**

8. సత్యభినవ తీర్థానాం పుణ్యదినం

11. సత్యపూర్ణ తీర్థానాం పుణ్యదినం

12. రఘువర్య తీర్థానాం పుణ్యదినం

**జూలై**

2. సత్యాధిరాజ తీర్థానాం పుణ్యదినం

14. జయ తీర్థానాం పుణ్యదినం

23. సత్యాధీశ రాజ తీర్థానాం పుణ్యదినం

29. సత్యవర తీర్థానాం పుణ్యదినం

**ఆగష్టు**

9. రాఘవేంద్ర తీర్థానాం పుణ్యదినం

# హోరాకాలములో చేయు పనులు

రోజు ఏ వారంతో ప్రారంభమగునో, ఆ రోజునకు అధిపతియైన గ్రహంతో హోరా (కాలచక్రము) ప్రారంభమగును. ఆ రోజు బుధవారమైతే బుధగ్రహంతో కాలచక్రము ప్రారంభమగును. ఇలాగే ఏ వారాధిపతులు అనగా ఆదివారం సూర్యుడు, సోమవారం చంద్రుడు, మంగళవారం కుజుడు, గురువారం గురుడు, శుక్రవారం శుక్రుడు, శనివారం శనిగ్రహంతో కాలగమనం జరుగును. శుభగ్రహ కాలములో శుభములును, పాపగ్రహ కాలములో అశుభ ఫలములు కలుగును. ఈ గ్రహసంచారుల సత్ఫలితాల కోసం ఈశ్వర ధ్యానం శ్రేష్ఠము.

**1. రవి :** రాజకీయ వ్యవహారములు, నోట్లు, దస్తావేజులు వ్రాయుట, క్రయవిక్రయాలు, ఉద్యోగ ప్రయత్నం, అప్లికేషనులు వ్రాయుట, సన్మానములు దావా, అపీళ్ళు చేయుట, సాహసకార్యములకు, అధికార దర్శనమునకు మంచిది.

**2. చంద్ర :** ఉద్యోగప్రవేశం, వ్యవసాయపనులు, పెద్దలను సందర్శించుట, స్త్రీ సుఖం, స్థలమార్పులు, తెలుపువస్తు వ్యాపారములు, ఆభరణములు ధరించుట, గృహమునకు సంబంధించి పనులు, నూతనవస్తువులు వాడుకొనుటకు మొదలగు వానికి మంచిది.

**3. కుజ :** కష్టనష్టములు, విరోధం, చిక్కులు కలుగును. సాహసకృత్యములు, క్రయ విక్రయాలు, అగ్నికిసంబంధించు పనులు చేయవచ్చును. అశుభమైనది.

**4. బుధ :** వ్యాపార పనులు, కోర్టు, జ్యోతిష, శిల్ప, గణితములకు స్వర్ణ, వస్త్ర వ్యాపారులకు, రాయబారములు నడుపుటకు మంచిది.

**5. గురు :** ఔషధసేవ, బాకీ వసూళ్ళు, లాటరీ, నూతన వస్తువస్త్రాదులు ధరించుట, ఉద్యోగం, వివాహ ప్రసంగములు, సలహాలు చెప్పుటకు, నూతన గ్రంథ పఠనమునకు, ధనము నిల్వచేసికొనుటకు మంచిది.

**6. శుక్ర :** దంపతుల సమాగమము శుభ ప్రయత్నములు, నూతన వస్తు వస్త్రధారణ, ఔషధసేవ, పథ్యముపెట్టుట, నిశ్చయతాంబూలములు, తీర్థయాత్రలు, అధికారులను కలిసికొనుట, నూతన వాహనములు వాడుట మొదలగువానికి మంచిది.

**7. శని :** ఎట్టి పనులు చేయరాదు. సేవకావృత్తికి, ఇనుము, మినుములు, నూనె వ్యాపారములకు మంచిది.

## వివాహమునకు శుక్రదోషము

శుక్రుడు పురుష జాతకమునకు కళత్రకారకుడగును. స్త్రీ జాతకమునకు భర్తృకారకుడగును. శుక్రుడు ఉండుటచే 6-8-12 స్థానముల యందు పాపగ్రహముల యొక్క సంబంధమైనను లేక దృష్టియైనను పురుష జాతకమందున్నచో స్త్రీకిని, స్త్రీ జాతకమందున్నచో పురుషునికిని దోషము సంభవించును. ఆ పురుష, స్త్రీల కిద్దరికిని ఇట్లుండినను, లేకుండినను శుభమే అగును.



# శుభకార్యములకు శుభ సమయములు

**1. వివాహము :** విది, తది, పంచ, సప్త, దశ, త్రయోదశి తిథులు, బుధ, గురు, శుక్రవారములు, వృష, మిథు, కర్కా, కన్య, తులా, ధనుర్మీన లగ్నములు, రోహి, మృగ, ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, పూ.షా. ఉ.భా., రేవతి నక్షత్రముల యందు వైశాఖ, జ్యేష్ఠ, కార్తీక, మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసములందు చేయవచ్చును. మరియు రవి మీనములో వుండగా చైత్రములో వివాహముకూడదు. మేషములో సూర్యుడు ఉండగా చైత్రములో ముహూర్తము పెట్టవచ్చును. ముహూర్త లగ్నానికి 7వ స్థానము గ్రహ శూన్యమై వుండాలి. 8వ స్థాన శుద్ధి చూడవలెను. కుమారునకు, కుమార్తెకు ఒకే ముహూర్తంలో వివాహము జరిపించరాదు.

భార్య చనిపోయిన వారు తిరిగి పెండ్లి చేసుకొనవలెనంటే పోయిన భార్యకి పుట్టిన పిల్లలు బ్రతికి వుంటే బేసి–నెల, సంవత్సరాలలో పిల్లలు లేనిచో సరి–నెల, సంవత్సరాలలో తిరిగి పెండ్లి చేసుకొనవచ్చును.

**2. నిశ్చయ తాంబూలములు :** విది, తది, పంచ, సప్త, దశ, శుక్ల ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమిలందు, ఆది, బుధ, గురు, శనివారములు, అశ్వి, పున, పుష్య, హస్త, చిత్త, అనూ, శ్రవ, ధని, శతభిషం తారలయందును లగ్నం మొదలు పంచ నవముల యందు పాపగ్రహ శూన్యమైన మంచిది.

**3. పెండ్లికొడుకును, పెళ్ళికూతురును చేయుటకు :** అశ్వి, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని తారలయందును. ఆది, బుధ, గురు, శనివారముల యందును, 2, 3, 5, 7, 10, 11, 13 తిథుల యందును లగ్న మొదలు పంచమ, భాగ్యస్థాన శుద్ధిని చూడవలెను.

గురుడు సింహమందు సంచరించు సమయమందు కల్యాణం జరిపించరాదు. వివాహము జరిగిన ప్రథమ, చైత్ర మాసమందు పుట్టిన ఇంట ఉండకూడదు. జనకునికి కీడు. ఆషాఢంలో అత్తవారింట వున్నచో మామకు హానికల్గును. వివాహమునకు ముందు జనకుడు చనిపోయిన యెడల ఒక ఏడాది జననికి 6 నెలలు, భార్యపోతే 3 నెలలు, అన్నదమ్ములకు $1^1/_2$ నెలలు, జ్ఞాతులు పోయిన యెడల ఒక నెల సమయాన్ని విడిచి తదుపరి వివాహము చేసుకొన వలయును.

**4. పెండ్లిపీట :** పెండ్లిపీట 37 అంగుళముల పొడవు, 8 అంగుళముల వెడల్పు, 6 అంగుళముల ఎత్తు ఉండాలి.

# గృహ సంబంధమైన క్రొత్త వస్తువులు వాడుటకు

**బంగారం, వెండి పాత్రలతో భుజించుటకు :** అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, ఉ.షాఢ, ఉ.భాద్ర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, శతభిషం, రేవతి నక్షత్రములు, బుధ, గురు, శుక్రవారములయందు అమృతయోగ ఘడియలలోను సువర్ణ, రజిత పాత్రలయందు భోజనం చేయుటకు మంచిది.

**స్టీలు పాత్రలు, కంచములు, గ్లాసులు ఉపయోగించుటకు :** అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, అనూరాధ. ఈ 9 నక్షత్రముల యందు, సోమ, బుధ, గురు, శుక్రవారముల యందు, శుభతిథులు, శుభలగ్నముల యందు ఉపయోగించవలెను.

**సైకిళ్ళు, కార్లు, లారీలు మొ॥గు కొత్త వాహనాలు వాడుటకు :** రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తరాయణం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, శ్రవణం, రేవతి నక్షత్రముల యందు, సోమ, బుధ, గురు, శుక్రవారముల యందు, వృషభ, మిథున, కర్కాటక, కన్య, తుల, ధనుస్సు, మీనలగ్నముల యందు ఉపయోగించవలెను. అష్టమ శుద్ధిగల లగ్నము అయి ఉండవలెను. పగటి భాగమునందు ముహూర్తము నిర్ణయించవలెను. రాత్రి యందుండకూడదు. వాహనచక్ర శుద్ధి చూడవలెను.

**మంచములు, కుర్చీలు, టేబుల్స్ వాడుటకు :** అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, శ్రవణం, శతభిషం, రేవతి నక్షత్రముల యందు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శుద్ధ ఏకాదశి, త్రయోదశి తిథులు, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

**కొత్తజోళ్ళు ధరించుటకు :** ఆరుద్ర, మృగశిర, మఖ, ఆశ్రేష, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పుబ్బ, ఉ.షాఢ, పూ.భాద్ర, రేవతి నక్షత్రములు, బుధ, శనివారములు మంచివి.

**గ్యాస్ స్టౌ, ఫ్రిజ్, మిక్సీ, గ్రైండర్ మొ॥ వాడుటకు :** మంగళ, బుధ, గురు, శుక్రవారముల యందు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు, వర్జ్యం-దుర్ముహూర్తములు లేకుండా, కుజ హోరలో వాడిన యెడల శుభముగా ఉండును.

# నిత్యజీవితములో తెలుసుకోదగిన విషయములు

**మౌఢ్యమి :** గురు, శుక్రులు రవితో కలిసియుండు సమయమును మౌఢ్యమి అందురు.
**గురుమౌఢ్యమి :** గురుడుతో కలిసియున్నపుడు గురు మూఢమి అంటారు. ప్రమాణం సుమారు 30 రోజులు ఉండును. **శుక్రమూఢమి :** ఇది 10 రోజుల మూఢమి, 60 రోజుల మూఢమి అని రెండు విధములు. ఈ మౌఢ్య దినములలో వివాహాది శుభకార్యములు నిషిద్ధము. జప శాంతులు చేయించుకొనవచ్చును.
**గ్రహము వక్రించుట :** గ్రహములొక్కొక్కప్పుడు తాము సంచరించు రాశి నుండి వెనుక రాశికి మారుటను గ్రహ వక్రము అంటారు. లేక తామున్న పాదమునకు వెనుకటి పాదమునకు మరలుటను గ్రహవక్రము అంటారు. **అతిచారము :** గ్రహము తానుండవలసిన స్థానములో ఉండవలసిన సమయము కంటే ముందుగా వేరొక రాశిని ప్రవేశించుట అతిచారమందురు. **గ్రహస్తంభన :** అనగా కుజాదిగ్రహములు తమ రాశులకు నియమిత కాలము కంటే ఎక్కువ కాలము ఉండుట గ్రహస్తంభన అందురు. **అస్తంగతత్వం :** రవితో కలిసిన గ్రహములను అస్తంగతత్వమందురు. **సమాగమము :** చంద్రునిలోని తరగ్రహములు కలసిన గ్రహ సమాగమము అందురు. **యుద్ధము :** ఓడుట, జయించుట, అంగారకునితో బుధ, గురు, శుక్ర, శనులు కలిసిన ఎడల గ్రహ యుద్ధము నందు పరాజితులగుదురు. కుజుడున్న నక్షత్రమునకు వెనుకనున్న నక్షత్రమునందున్న గ్రహము పరాజిత గ్రహమందురు. ముందు అంశలందుగాని, ముందు రాశియందుగాని ఉన్న గ్రహము జయగ్రహము అగును. **శన్యుషఃకాలము :** శనివారము సూర్యోదయమునకు ముందు (సుమారు ఘడియ) సమయమును శన్యుషః కాలమగును. ఈ సమయములో ఏ పని ప్రారంభించినను దోషము ఉండదు. **అభిజిత్ ముహూర్తము :** సూర్యోదయ లగ్నము నుండి నాల్గవ లగ్నము సుమారు 12 గంటల వేళ అభిజిన్ముహూర్తము సర్వదోష నివారణము, యత్నకార్యసిద్ధి. **గోధూళివేళ :** సూర్యాస్తమయవేళ మేతకు వెళ్ళిన గోవులు తిరిగి తమ తమ గమ్యస్థానము చేరునపుడు అవి నడుచునపుడు రోడ్డుమీద నుండే దుమ్ము (ధూళి) పైకి ఎగురును. గోవు గిట్టల తాకిడికి ధూళిపైకి లేచే సమయం కావున దీనిని గోధూళివేళ అందురు. ఇది సకల శుభకార్యములకు శ్రేయస్కరము.
**నక్షత్రములు మొదలగు వాటియందు త్యాజ్యకాలము :** నక్షత్ర ఆద్యంతములందు 2 ఘడియలు (48 ని॥లు) మాసాంతమందు 3 రోజులు సంవత్సరాంతము చివరి (24వ) పక్షము విడువవలెను. **దుష్ట తారలయందు త్యాజ్య ఫలములు :** జన్మతార యందు 7 ఘ॥ విపత్తార యందు 3 ఘ॥లు ప్రత్యక్తార, నైధనతారల యందు 8 ఘడియలు మిక్కిలి దోషప్రదము ఆయా తారల యందు పైన చెప్పిన ప్రకారము మొదటి 7, 3, 8 ఘడియలు పోగా మిగిలినవి శుభ ఘడియలు.
**దుష్టతారలు-దానములు :** జన్మతారకు శాకం (తోటకూర) విపత్తారకు గుడం (బెల్లం) ప్రత్యక్తారకు లవణము (ఉప్పు) నైధనతారకు సువర్ణ, దక్షిణలతో కూడిన తిలదానం గావించిన ఆ దోషము పూర్తిగా తొలగును.

# శకున ఫలములు

**సుశకునములు :** గోవు, పెండ్లికాని కన్య, ఫలములు, పుష్పములు, పల్లకి, బండి, కారు, ఎద్దు, ఆబోతు, పాలు, బెల్లం, చెఱుకుముక్కలు, క్షత్రియుడు, మంట, శంఖం, పెరుగు, ఏనుగు, గుఱ్ఱము, చేపలు, బ్రాహ్మణద్వయం, అక్షతలు, కోమటి, గొడుగు, మంగళధ్వని, గరుడుపక్షి, వేశ్య, నీటికడవలజంట, పక్షులబారు ముత్తైదువు, వివాహ ఊరేగింపు, గర్భిణీ, గాడిదల సకిలింపులు, తెల్లని వస్తువులు ఎదురుగా వచ్చుట, గుడ్లగూబల అరుపులు. ఇవి ప్రయాణ సమయమున సింహద్వారం దాటుసరికి కనిపించిన శుభం.

**అపశకునములు :** ప్రత్తి, గుడ్డివాడు, అంగవిహీనుడు, మూగవాడు, చెవిటివాడు, పిచ్చివాడు, ఆకొన్నవాడు, ఆయుధము, పిల్లి, పాము, అంచులేని బిందె, ఉప్పు, రోగి, మంగలి, నువ్వులు, నువ్వులనూనె, ఒంటి బ్రాహ్మణుడు, దిగంబరి, పొగ, భర్తృవిహీనురాలు, ముండి, పేడివాడు, శత్రువు ఏడ్పు, ఆవలింత, దగ్గుట, కుందేలు, తలకునూనె రాసినవాడు, కుంటివాడు, తీవ్రమైన గాలి తిరిగి వెనుకకు వచ్చుట, కాలు జారిపడుట, ఇతరులు ప్రయాణములు నిలుపుమనుట, భార్యఇచ్చిన తాంబూలం గ్రహించుట. వీరు ప్రయాణ సమయమున చూడబడిన కార్యవిఘ్నం కలుగును.

**కాకి శకునం :** ప్రయాణమై వెళ్లుచుండగా కాకి అరచుచు ఎదురుగా వచ్చిన అశుభం. ఎదురుగానున్న పైభాగమున ఎడమ నుండి తనకు కుడిభాగముగా పోయిన కార్యసిద్ధియగును.

**అపశకున దోషపరిహారం :** అపశకునమైన వెంటనే గ్రామమునందు గల దైవమును, శ్రీరామచంద్రుని ముమ్మారు స్మరించి పాదములను కడుగుకొని బెల్లం తిని కొంచెం సేపు విశ్రమించి వెళ్లవలయును.

**తుమ్ము శకునం :** తూర్పుగా తుమ్మిన మరణభయం, ఆగ్నేయదిశలో శోకం, దక్షిణ దిశలో ఆలస్యం, నైఋతిలో కార్యనాశం, పశ్చిమంగా కార్యజయం, వాయవ్యంలో హాని, ఉత్తరదిశలో ధనలాభం, ఈశాన్యము నందు అధిక ధనలాభం కలుగును.

**పిల్లి శకునం :** అడ్డగంగా వెళ్లిన కార్యనాశం, ఎదురుగా వచ్చినను, అరిచినను జగడం కలుగును. ఎలుకను నోటిలో ఉంచుకొని ఎదురుగా వస్తే కార్యజయం.

**ఎముక నోటిలో వుంచుకొని :** కుక్క ఎదురుగా వస్తే మరణ భయం, అడ్డంగా వెళ్లిన మేలు, మొరిగిన ప్రయాణ స్తంభనం.

**గరుడు శకునం :** గరుడుడు కుడి నుండి ఎడమగా పోయిన కార్యజయం, ఎడమ నుండి కుడికిపోయిన కార్యనాశం, లేవగానే గరుడిని చూచిన యెడల సకల విజయం కలుగును.

# వాస్తు విజ్ఞానము

**వాస్తుపురుషస్థితి :** భాద్రపద ఆశ్వయుజ కార్తీకమాసములందు తూర్పు శిరస్సు గలిగి ఎడమ ప్రక్కకు శయనించును. గాన ఈ మాసములందు పశ్చిమ సింహద్వారం, దక్షిణ సింహద్వారంగల గృహములకు శంకుస్థాపన చేయవలెను. మార్గశిర, పుష్య, మాఘమాసములందు దక్షిణ శిరస్సుగ శయనించును. ఈ మాసములందు పడమర సింహద్వారం ఉత్తర సింహద్వారంగల గృహములకు శంకుస్థాపన చేయవలెను. ఫాల్గుణ చైత్ర, వైశాఖమాసములందు పశ్చిమ శిరస్సుగ శయనించును. ఇందు తూర్పు సింహద్వారం ఉత్తర సింహద్వారం గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. జ్యేష్ఠ ఆషాఢ శ్రావణ మాసములందు ఉత్తర శిరస్సుగ శయనించును. ఇందు దక్షిణ సింహద్వారం, తూర్పు సింహద్వారం గల వాటికి శంకుస్థాపన చేయవలెను. వాస్తు పురుషునికి గల దృష్టి అభిముఖ సింహద్వార గృహములకు, పాదములకు అభిముఖ సింహద్వార గృహములకు ఆయా మాసములందు శంకుస్థాపన చేయరాదు. ఇదియే బహుదేశాచార సిద్ధమున్ను, వశిష్ట, నారద, సంహితాది మూలగ్రంథ ప్రమాణ సిద్ధమున్ను అయి యున్నది. ఇది త్రైమాసిక వాస్తు పురుష స్థితి పద్ధతి.

**క్షణికవాస్తు నిర్ణయము :** వాస్తు పురుషుడు ప్రతిదినమునందును పగలు మొదటి జామునకు, రాత్రి మొదటి జామునకు ఉత్తరశిరస్సు తూర్పునకు దృష్టియు కలిగి శయనించును. కావున 1వ జామున తూర్పునకు సింహద్వారం దక్షిణమునకు సింహద్వారం కలవాటికి శంకుస్థాపన చేయవలెను. 2వ జామున తూర్పు శిరస్సు దక్షిణదృష్టి కలిగి యుండును. 2వ జామున దక్షిణ సింహద్వారం పశ్చిమసింహద్వారం గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. 3వ జామున దక్షిణ శిరస్సు పడమర దృష్టి గలిగియుండును. 3వ జామున పడమర సింహద్వారం ఉత్తర సింహద్వారం గలవాటికి శంకుస్థాపన చేయవలెను. 4వ జామున పడమరకు శిరస్సు, ఉత్తరమునకు దృష్టియు కలిగి ఉండును. కావున 4వ జామున తూర్పు సింహద్వారం ఉత్తర సింహద్వారం గలవాటికిని శంకుస్థాపన చేయవలెను. పైన చెప్పబడిన త్రైమాసిక వాస్తు పురుషస్థితిని బట్టి గృహమునకు శంకుస్థాపన చేయుకాలం లభించని సమయమున ఈ క్షణిక (యామ) వాస్తు నిర్ణయమును అనుసరించి గృహములను నిర్మించుటయు ఆచారస్థిరము అయి యున్నది. మరియు నాల్గువైపులకు సింహద్వారములు గల (చతుశ్శాల) మండువాలోగిలికి శంకుస్థాపనను అన్ని మాసములందును చేయవచ్చును. మరియొక విశేషం సూర్యుడు స్థిరరాశులగు వృషభసింహవృశ్చిక కుంభరాసులలో సంచరించు కాలమున ఏకశాలా (ఒంటిగర్భము) సర్వముఖ గృహములకును శంకుస్థాపన చేయవచ్చును. 2వ పద్ధతిచే శంకుస్థాపన కాలమును నిర్ణయించుటకు అవకాశం లేనప్పుడు 1, 3 పద్ధతుల బట్టియు ఆచరించుట అత్యవసర పరిస్థితిని బట్టి ఆచారసిద్ధమయియున్నది.

**మరుగుదొడ్లు :** ఆగ్నేయవాయువ్య, దక్షిణ నైఋతి దిశలలో మంచిది.

**నూతులు త్రవ్వుటకు :** గృహమునకు తూర్పున ఐశ్వర్యం, పడమర సంపద, ఉత్తరం సౌఖ్యం, ఈశాన్యం మిక్కిలి శ్రేష్ఠమైనది. మిగిలిన దిక్కుల యందు గృహమధ్యమున నూతులు త్రవ్వించరాదు. నీళ్లకుండీలు తూర్పు, ఉత్తరదిశలలో ఉండవలెను. వాడకపు నీటిమార్గం తూర్పు, ఉత్తరదిశలలో పోవునట్లు ఉండవలెను.

**దీపస్థానం :** ఇంటి యందు దీపములను (ఎటువంటివైనను) తూర్పు ముఖంగా ఉంచిన ఆయుర్వృద్ధి, ధనం, ఉత్తరమున సంపద కల్గును.

**పరుండ దిశలు :** తూర్పుసుఖం, దక్షిణం ధనలాభం, పడమర సంపద, ఉత్తరమున ప్రాణహాని కల్గును.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Relangi+Tangirala+Sri+Hevalambi+Nama+Samvatsara+Gantala+Panchangamu+2017+2018**

* * *